Volume IX
No. 2.

25th November, 1963
(Monday)
4th Agrahayan, 1885 S.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

CONTENTS

Pages

Obituary—

Condolence Resolution:

re: Demise of Sri M. N. Kannamwar, Chief Minister of Maharashtra. ... ... ...
—Adopted. [ 185-188

printed By Nagarjuna Printing Works, Hyderabad.
for the Director, Government Press, Hyderabad.

THE

# Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

---

*Eleventh day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 25th November, 1963.*

The House met at Half Past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

---

## OBITUARY:
## CONDOLENCE RESOLUTION

*re Demise of Sri M. S Kannamwar, Chief Minister of Maharashtra.*

మిష్టర్ స్పీకర్ : ఈ రోజు మరొక దుఃఖవార్త సభవారికి తెలియజేయటానికి విచారిస్తున్నాను. నిన్నటి రోజున మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ గారు పరమపదించినట్లు తెలుస్తున్నది. కాబట్టి ముఖ్యమంత్రిగారిని సంతాపతీర్మానం ప్రతిపాదించవలసినదిగా కోరుతున్నారు.

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)* : Sir, I beg to move . "That this House places on record its deep sense of sorrow at the demise of Sri M. S Kannamwar, Chief Minister of Maharashtra, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

*Mr. Speaker* : Resolution moved.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, జాతీయ పోరాటములో తలనెరిసిన మహాపురుషులు శ్రీ కన్నంవార్. 20 సంవత్సరముల ప్రాయమునుండి అన్ని పోరాటాలలో పాల్గొని నాగపూర్, మహారాష్ట్ర ప్రాంతాలలో మహానాయకుడుగా, ఎదురులేని నాయకుడుగా వీరు ఇంతకాలమూ జీవించివున్నారు. ఇప్పుడు నేను వారిని గురించి

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితో నాకు వ్యక్తిగతంగా పరిచయం లేకపోయినప్పటికి, జాతీయ పోరాటంలోని మహానాయకులలో నున్నవారని మాకు తెలుసు. ఏనాడైతే జాతీయ పోరాటంలో చేరామో, ఆనాటినుండి, ముఖపరిచయం లేకపోయినప్పటికి, దేశం నలుమూలల వున్నటువంటివారం ఒక్క త్రాటిమీద నడుస్తూ ఒకరిని గురించి ఒకరం తెలుసుకున్నాము. ఆ విధంగా ఆయన నాకు తెలుసు. వారి కుటుంబానికి నా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, ఆంధ్రులుగా వుండి, అక్కడకు వలసపోయి, ఆ ప్రాంతమునుండి జాతీయోద్యమములో పాల్గొని మహోన్నతమైన స్థితిలో మహారాష్ట్రకు ముఖ్యమంత్రిగా రాగలిగి, అందరి ఆదరణ, అభిమానాలను చూరగొన్న కన్నంవార్‌గారు పోవడం చాలా విచారకరంగా వున్నది.

వీరు పత్రికల ఏజెంటుగా తమ జీవితమును ప్రారంభించినారట. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ- 'నేను పత్రికలు అమ్మేవాడిని' అని ఆయన ఒకసారి చెప్పారు. దీనినిబట్టి వారెంతో చిన్నస్థాయినుండి వున్నతస్థాయికి వచ్చినట్లుగా తెలుస్తుంది.

ఒక భయం మాత్రం యీనాడు కలుగుతున్నది. బహుశా రాజకీయ జీవితానికి శిశిర ఋతువు ప్రారంభించిందేమో ననిపిస్తున్నది. శిశిర ఋతువులో చెట్టుయొక్క ఆకులు ఒకటొక్కటిగా రాలిపోతూంటాయి. మళ్ళీ వసంతం వస్తుందనే ఆశవుంటే మనిషికి తిరిగి ఉత్సాహం వస్తుంది. ఎంతో నిజాయితీతో చివరి నిమిషం వరకు దేశసేవ చేసిన దేశభక్తులు, ఓల్డ్‌గార్డ్ ఆఫ్ లీడర్సు, ఆదర్శ పురుషులు రాలిపోతున్నారు. ఈ తరం రాబోయే తరానికి నిజాయితీగా దేశసేవ చేసే బాధ్యత అప్పగించవలసి వుంటుంది. కల్మషం లేకుండా రాబోయే తరం దేశరక్షణకు చేయవలసిన కృషికై దానిని అప్పగించవలసిన బాధ్యత యీ తరంపై నున్నది. ఆ gloomy picture నాకు అగపడుతున్నది. ఒక మనిషి పోతే పదిమంది మనుషుల బలంతో మన యువకులను తయారు చేయవలసివుంది. అందుకు దృఢమైన ప్రతిజ్ఞ తీసుకోవాలి. దేశంయొక్క క్షేమంకొరకు, స్వాతంత్ర్యం కొరకు ప్రాణాలు అర్పించిన యీ మహాపురుషులకు జోహార్లు అర్పిస్తూ, అందుకు మనం బద్ధకంకణులం కావలయునని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నారాయణరెడ్డి (మైదుకూర్): అధ్యక్షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారి మరణమును గూర్చి మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ముఖ్యమంత్రిగా ఆయన చనిపోవడం